క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 17వ వార్డులో సోమవారం ఉదయం 6.30 గంటల నుంచి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై ఇంటింటా పర్యటిస్తూ లబ్ధిపొందిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేయడంతోపాటు ప్రజా సమస్యలపై ఆరా తీయనున్నట్లు చెప్పారు. వార్డు పరిధిలోని కుబా మసీదు నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కౌన్సిల్ సభ్యులు, సచివాలయం పరిధిలోని ఉద్యోగులు, వలంటీర్లు, విభాగాల వారిగా అధికారులు హాజరుకావాలన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు


కొండప్పబావి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఉరవకొండ: పట్టణంలోని వివిధ నాగులకట్టల వద్ద నాగుల చవితిను పురస్కరించుకుని మహిళలు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు ప్రతీకగా భావించే నాగుల కట్టవద్ద కుటుంబ సభ్యులు అంతా చేరుకోని పుట్టలకు పాలు పోసి పూజలు చేపట్టారు. నాగదేవతకు ప్రీతికరమైన పాలు, నువ్వుల పిండి, పెసర పప్పులను నైవేద్యంగా సమర్పించారు.

454 ఎకరాల్లో ఉద్యానసాగు

కుందుర్పి: మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ఈఏడాది డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద 454 ఎకరాల్లో 154 రైతులు మామిడి, సపోటా, నేరేడు వంటి వివిధ రకాల పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఏపీఓ శర్మాస్‌వలి పేర్కొన్నారు. ఆదివారం ఆయన కెంచంపల్లిలో సాగు చేసిన పండ్ల తోటలను పరిశీలించారు.

గద్దర్‌కు ఘన నివాళి


కూడేరు: గద్దర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ నక్సలైట్లు, సీపీఐ నేతలు


కూడేరు: జన నాట్యమండలి వ్యవస్థాపకుడు, విప్లవ గాయకుడు గద్దర్ చిత్రపటానికి ఆదివారం కూడేరులోని బస్టాండ్‌లో గల ఆటో స్టాండ్ వద్ద మాజీ నక్సలైట్లు, సీపీఐ నేతలు, ఆటో యూనియన్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ప్రజాసమస్యలపై గద్దర్ చేసిన పోరాటాలను వారు కొనియాడారు.

ఘనంగా దేవి హోమం


దేవీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం


విడపనకల్లు: ప్రముఖ పుణ్యక్షేత్రం ఉండబండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో దేవి హోమం ఘనంగా నిర్వ హించారు. ఉదయం వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమమార్చన, బిల్వార్చన, మంగళ హారతి, దేవి హోమం చేపట్టారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వీరభద్రస్వామి కాళికాదేవిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి సన్మానం


బద్వేనాయక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని ఆర్‌డీటీ ఎకాలజీ సెంటర్‌లో ఉపాధ్యాయుడు బద్వేనాయక్‌ను ఉపాధ్యాయులు ఆదివారం ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా బద్వేనాయక్ విశిష్ట సేవా పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగానే స్థానిక ఉపాధ్యాయులందరూ ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు నాగిరెడ్డి, మోరేపల్లి నారాయణ, ఓబులేసు, పాల్గున ప్రసాద్, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, సుధాకర్ రవినాయక్ పాల్గొన్నారు.

గుండెపోటుతో సర్పంచ్ మృతి


మల్లికార్జున (ఫైల్)

కుందుర్పి: మండలంలోని కరిగానిపల్లి గ్రామ సర్పంచ్ మల్లికార్జున (62) ఆదివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, టీడీపీ నాయకులు ఉన్నం హనుమంతరాయచౌదరి, ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్‌నాయుడు, మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు మల్లికార్జున మృతదేహం వద్ద నివాళులర్పించారు.

సెబ్..తగ్గేదేలే..!

- అక్రమాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం
- సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు
- భారీగా పొరుగు కర్ణాటక మద్యం పట్టివేత


కర్ణాటక మద్యం బాక్సులను చూపుతున్న సెబ్ పోలీసులు


పట్టుబడిన మద్యం బాటిళ్లను ధ్వంసం చేస్తున్న దృశ్యం

రాయదుర్గం: కర్ణాటక రాష్ట్రానికి కూతవేట దూరంలో ఉన్న రాయదుర్గంలో అక్రమ మద్యం రవాణా, అనధికారిక విక్రయాలు, పొరుగు మద్యం, గంజాయి, నాటుసారా తదితరాలపై సెబ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వీటిని ప్రజలకు దూరం చేసేలా పటిష్ట చర్యలు చేపట్టారు. అడ్డదారుల్లో తరలిస్తూ అక్రమంగా సొమ్ములు కూడగట్టుకోవాలనే వారి భరతం పడుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు పెంచారు.

పొరుగు రాష్ట్రానికి చెందిన మద్యం తరలిస్తూ ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆగస్టు 18 వరకు 88 కేసులు నమోదయ్యాయి. 1,111 లీటర్ల మద్యం, 37 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. 93 మందిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపారు. మరో 87 వాహనాలను వేలం వేసి, వాటి ద్వారా వచ్చిన రూ.15,9,165 లక్షల నగదు ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. అలాగే మరో రూ.4.84 లక్షలు ఖరీదు చేసే 927 లీటర్ల మద్యం రోడ్డుపై పడేసి వాహనాల ద్వారం ధ్వంసం చేశారు. వీటికి తోడు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పది ట్రాక్టర్లను సీజ్ చేశారు. నాటుసారా, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు.

హర్షం వ్యక్తం చేస్తున్న పేదలు

పేదల సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మద్యం, మట్కా, గుట్కా, నాటుసారా, గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపింది. వీటి మూలాలను శాశ్వతంగా నిర్మూలించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో మాత్రమే సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి, కట్టడికి చర్యలు తీసుకున్నారు.దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిరంతర నిఘా



జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం నిఘా పెంచాం. అక్రమంగా మద్యం, ఇసుక, మట్కా, పేకాట, గుట్కా రవాణాపై ఉక్కుపాదం మోపాం. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఒకటి లేదా ఆపై ఎక్కువ కేసుల్లో పదే పదే పట్టుబడే వారిపై పీడీ యాక్టు తెరుస్తామని హెచ్చరిస్తున్నాం. ఎనిమిది నెలల వ్యవధిలోనే 1,111 వేల లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని, 88 కేసులు, 93 మందిని అదుపులోకి తీసుకున్నాం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠిన చర్యలు చేపట్టాం.

– జయనాథ్‌రెడ్డి, సెబ్ సీఐ, రాయదుర్గం

13 నుంచి బీబీ జైనబ్బీ ఉరుసు


ఉరుసు పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: సెప్టెంబర్ 13 నుంచి ప్రసిద్ధిగాంచిన హజరత్ బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో బీబీ జైనబ్బీ దర్గా కమిటీ సభ్యులు, పార్టీ మైనార్టీ ముఖ్యనేతల సమక్షంలో ఉరుసు పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ చైర్మెన్ వై.ప్రణయ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షుడు హోతూరు బాషా మాట్లాడుతూ జైనబ్బీ అమ్మవారి ఉరుసు సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమవుతుందన్నారు. 13న గంధం, 14న ఉరుసు, 15న జియారత్ వేడుకలు జరుగుతాయన్నారు. 14, 15 తేదీల్లో ఖవ్వాలి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు బ్యాళ్ల ప్రసాద్, కార్యదర్శి జీఎంఎస్ షాకీర్, కోశాధికారి జెండా జిలాన్, గౌరవ సలహా సభ్యులు పామిడి జాకీర్, అయ్యార్‌దాదు, జి.వన్నూర్‌సాబ్, సహకార్యదర్శి ఖాదర్‌బాషా, బేల్దార్ శర్మాస్, వడ్లసలీం, శర్మాస్, ప్రతాప్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పామిడి సలీం, పీఏసీఎస్ చైర్మెన్ వడ్లషక్షావలి, బళ్లారి ఆసీఫ్, అన్వర్, ఫోటో ఫ్రేమ్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్దపీట


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కుందుర్పి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఈరన్న పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జంబుగుంపల పంచాయతీలోని వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. మండలంలోని 16 గ్రామ సచివాలయాలకు రూ.20 లక్షల చొప్పున నిధులు విడుదల కాగా అన్ని గ్రామాల్లోనూ సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ తదితర పనులకు నిధులు ఖర్చుచేస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటనాయుడు తెలిపారు. మరో పక్క గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి నాయకులు ఆర్ నాగప్ప, వీసీ బుడ్డప్ప, డీలర్ రమేష్, కోలాట్ల ఓబన్న, గోపాల మిత్ర రామాంజినేయులు తదితరులు ఉన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


దళిత భవన నిర్మాణ కార్మిక యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గంటౌన్: కార్మికశాఖ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లేబర్ కార్డు పొంది ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బీటీపీ రోడ్డు అంబేడ్కర్ నగర్‌లో దళిత భవన నిర్మాణ కార్మిక సేవా సహకారం సంఘం కార్యాలయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో కలిసి ప్రభుత్వ విప్ ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరూ లేబర్‌కార్డు పొందడం ద్వారా అనేక సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందన్నారు. మేస్త్రీలు కూడా ప్రతి కార్మికుడికీ కార్డులు తీసుకునేలా చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, కౌన్సిలర్ శ్రీలక్ష్మీ, వార్డు ఇన్‌చార్జ్ పొరాళ్ల శివకుమార్, దళిత భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు, కౌన్సిలర్ వన్నూరుస్వామి, మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లోనూ వార్ వన్‌సైడ్

- తాజా సర్వేల్లోనూ ఫ్యాన్ ప్రభంజనం
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం:వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ కి వార్ వన్‌సైడ్ ఉండబోతోందని, 2019 లో వచ్చిన 151 సీట్ల కంటే 2024లో 175 కు 175 స్థానాల్లోనూ ఫ్యాన్ ప్రభంజనం సృష్టిస్తోందని, ఇటీవల జాతీయ మీడియా వెల్లడించిన తాజా సర్వేనే ఇందుకు నిదర్శనమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం డీ హీరేహాళ్ మండల కేంద్రంలో పర్యటించారు. అనంతరం ఎంపీపీ ఎమ్ పవిత్ర, జెడ్పీటీసీ హసీనబాను, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజ్‌నాయక్, సర్పంచ్ హెచ్ లక్ష్మి, మండల, సచివాలయాల కన్వీనర్లు ఎమ్ వన్నూర్‌స్వామి, రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, పీఆర్ డీఈ రామమోహన్‌రెడ్డితో కలసి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. రాజీవ్‌కాలనీ, కురుబ, ఎస్సీ కాలనీల్లో రూ.1.40 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం విప్ కాపు విలేకర్ల తో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఫ్యాన్ గాలి 151 కిలో మీటర్ల వేగంతో వీచిందన్నారు. 2024 లోనూ రాష్ట్రంలో దాని కంటే ఎక్కువగా 175 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందన్నారు. జగన్ సృష్టించే ఈ సునామిలో సైకిల్ గాలిలో కొట్టుకుపోగా, గ్లాస్ పగిలి నుజ్జవుతోందన్నారు. దీంతో ఆ పార్టీ అధినేతలు చంద్రబాబు, పవన్ సురక్షిత ప్రాంతమైన హైదరాబాద్‌లో శాశ్వతంగా తలదాచుకోవాల్సి వస్తోందన్నారు.

విజన్ కలిగిన సీఎం వైఎస్ జగన్ ..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే గొప్ప విజన్ కలిగిన ముఖ్యమంత్రిగా రికార్డుల్లో నిలిచారని విప్ కాపు అన్నారు. రాజకీయల్లో 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే టీడీపీ అధినేత చంద్రబాబు.. సీఎం జగన్‌లా ఒక్క మంచిపని అయినా చేశారా? అని నిలదీశారు. అధికారంలో ఉన్ననాళ్లు దోపిడికే చంద్రబాబు పెద్దపీట వేశారన్నారు. అర్హత ఆధారంగా డీబీటీ ద్వారా నేరుగా రూ.1.45 లక్షల కోట్లు పేదల ఖాతాలకు చేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతానికి పైగా గ్రామ పంచాయతీలు, మండల, జెడ్పీటీసీ, మున్సిపాల్టీలన్నీ వైఎస్సార్‌సీపీ ఖాతాలోనే ఉన్నాయని విప్ కాపు గుర్తుచేశారు. రాష్ట్రంలో రెండు రోజుల క్రితం జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లోనూ ఫ్యాన్ ప్రభంజనం సృష్టించిందన్నారు. ఉనికి కోసం ఎల్లో మీడియాతో కలిసి చంద్రబాబు తప్పుడు ప్రచారం ప్రారంభించారని మండిపడ్డారు. అపద్ధాల్లో కాలవ అధినేతను మించిపోయాడన్నారు. ఆయన హయాంలో చేతకాక వదిలేసిన పనులన్నీ తాము చేపట్టాల్సి వచ్చిందన్నారు. గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉండి పేదలకు ఇళ్లకట్టించడంలో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. కాలవను అనంతపురానికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం జగనన్న లొటౌట్‌ను సందర్శించి ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. అనంతరం కేజీబీవీని సందర్శించి, మెనూ పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి జగన్ పెద్దపీట

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


నాల్గో వార్డులో సంక్షేమ పథకాల లబ్ధిని మహిళలకు వివరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తదితరులు

రాయదుర్గంటౌన్: దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో విద్య, వైద్యం, పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సీఎం వైఎస్ జగన్ పాలన కొనసాగిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, అనేక సంక్షేమ పథకాలను కూడా అమలు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆదివారం పట్టణంలోని 4వ వార్డులోని కూరగాయల మార్కెట్ ఏరియా, ఆస్పత్రి వెనుక కాలనీ, కొలిమి వీధి, వడ్డే కాలనీ, మీ సేవా ఏరియా, రామస్వామి వీధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలీబాషా, వార్డు కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, కమిషనర్ దివాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కలిసి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి 'గడప గడపకూ మన ప్రభుత్వం' నిర్వహించారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ కలిగిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు అందిస్తూ సమస్యలపై ఆరాతీశారు.

ప్రజలను నట్టేట ముంచిన బాబు..

అవినీతి, దోపిడీ, వంచనతో నట్టేట ముంచడమే చంద్రబాబునాయుడుకు తెలిసిన విజన్ అని ప్రభుత్వ విప్ కాపు విమర్శించారు. మరోవైపు దాచుకోవడానికి, దోచుకోవడానికి మాత్రమే చంద్రబాబు అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పిచ్చిపట్టి దత్తపుత్రుడు, సొంత పుత్రుడితో యాత్రలు చేయిస్తూ ప్రజలను మభ్యపెట్టేలా, సొంత పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ పచ్చ మీడియాతో కలిసి కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారన్నారు. టీడీపీ 2024 ఎన్నికల్లో కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, తాలూకా బీసీ సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్‌గౌడ్, కౌన్సిలర్లు గోవిందరాజులు, ఫకృద్దీన్, శ్రీలక్ష్మీ, డిష్ గోవిందు, పైతోట సంజీవప్ప, దేవరాజు, శివపుత్ర, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, కృష్ణమూర్తి, తాళ బషీర్ అహ్మద్, దివాకర్, గంగాధర్ యాదవ్, గోరంట్ల సత్యనారాయణ, నిజాముద్దీన్, అరవ శివప్ప, తిమ్మరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ కౌన్సిలర్లు వసంతరాజులు, రఘురాం, నేత్రపల్లి కాంతారెడ్డి, ఎస్ఎంజీ ఘని, దస్తగిరి, రఫీక్, శేఖర్, పవన్‌కుమార్, హయాత్‌బాషా, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం విద్యార్థికి త్రిపురలో సీటు


విఘ్నేష్‌నాయక్

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని ముద్దలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గోపాల్‌నాయక్ కుమారుడు సాయి విఘ్నేష్‌నాయక్ ఆల్ ఇండియా జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 2000 ర్యాంక్ సాధించి త్రిపురలో సీటు సంపాదించాడు. ఎన్ఐటీ (అగర్తల)లో బయోకెమికల్ విభాగంలో బీటెక్ అడ్మిషన్ పొందినట్లు గోపాల్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విఘ్నేష్‌నాయక్‌ను మండల విద్యాధికారులు ఓబుళపతి, కృష్ణనాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

రేపటి నుంచి ఆధార్ క్యాంపులు

శెట్టూరు: మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు ఓ ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ నుంచి 25 వరకు నాలుగు రోజుల పాటు క్యాంపులు ఉంటాయన్నారు. 22న అయ్యగార్లపల్లి, చిన్నంపల్లి, ములకలేడు, 23న చింతర్లపల్లి, కై రేవు, కనుకూరు, 24న లక్ష్మంపల్లి, బచ్చేహళ్లి, పెరుగుపాళ్యం, 25న చెర్లోపల్లి గ్రామ సచివాలయాల వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయత్రం 5 గంటల వరకు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీసీ రోడ్డు పనుల పరిశీలన


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆదివారం పరిశీలించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కింద మంజూరైన నిధులతో 30వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, అరవ శివప్ప, కృష్ణమూర్తి, రామాంజనేయులు, దివాకర్, ఇన్‌చార్జ్ ఏఈ కోదండ, కోదండరాముడు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బొమ్మనహాళ్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు సోమవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసిన్నట్లు ఎంపీపీ పద్మ, ఎంపీడీవో షకీలాబేగం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

బొమ్మనహాళ్: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీలక్ష్మి, గీతా భార్గవి అన్నారు. ఆదివారం మండలంలోని ఉద్దేహాళ్, గోనేహాళ్ గ్రామాల్లో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగీ తదితర జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, రమణ, ఈశ్వరమ్మ, గౌతమి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

రాయదుర్గంటౌన్: పట్టణంలో శ్రావణమాసం తొలి ఆదివారం నాగచవితిని పురస్కరించుకొని మహిళలు నాగల కట్ట వద్ద పూజలు చేశారు. నాగదేవతకు ప్రీతికరమైన నోముల దారాలు, నువ్వులు, చలిపిండి తయారు చేసుకొని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని నాగులకట్ట, పొట్టల వద్దకు చేరుకొని పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. ఉపవాస దీక్షలు ఉన్న మహిళలు కంకణాలు ధరించి, మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ సత్యనారాయణ గుడి ఆవరణలో, 29వ వార్డు, కూననాగప్ప, తదితర ఆలయాల్లో ఉన్న నాగులకట్ల మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని పుట్టలు, నాగదేవతల విగ్రహాల వద్ద భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

నింబగల్లు ఎస్ఎస్ ట్యాంకుల్లోకి పంపింగ్

ఉరవకొండ: పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు తాగునీరు అందించే నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో హెచ్చెల్సీ నీటిని ముమ్మరంగా పంపింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ ట్యాంకులు ఒకటి 15 అడుగులు, మరొకటి 18 అడుగుల సామర్థ్యంతో ఉంది. రాబోవు వేసవి కాలం వరకు తాగునీటి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అంజుమన్‌సఫ్రీన్ తెలిపారు.

దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

కూడేరు: అరవకూరులో ఆదివారం పొలం గట్టు విషయమై మల్లోబులు(కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు), అతని దాయాదులైన మలరాయుడు, అతని కుమారుడు వేణు ఆదివారం పొలంలో ఘర్షణ పడ్డారు. ఘటనలో మల్లోబులుపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మల్లోబులు అనంతపురంలోని సర్వజన ఆస్పత్రిలో చేరాడు.

రేపు కంటి చికిత్స శిబిరం

కణేకల్లు: కణేకల్లులోని చిక్కణ్లేశ్వరస్వామి కళ్యాణ మంటపంలో మంగళవారం బ్రాహ్మణి సోషల్ వెల్ఫేర్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం జరుగనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, నాయకులు ఆర్కే బద్రీ తెలిపారు. బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు కంటి పరీక్షలు చేస్తారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కూడేరు: గొటుకూరు–ఎస్‌సీసీ నగర్ మధ్యన అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారిపై శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. ఉరవకొండలో ఓ వ్యక్తి పురుగులు మందు తాగడంతో అతని ఓ ప్రైవేటు అంబులెన్స్ కుటుంబ సభ్యులు అనంతపురం ఆస్పత్రికి తీసుకెళుతుండగా ఘటనా స్థలికి రాగానే ముందు వెళుతున్న ట్రాక్టర్‌ని అంబులెన్స్ అదుపు తప్పి ఢీకొట్టింది. దీంతో అంబులెన్స్ ముందు భాగం బాగా దెబ్బతింది. అందులో ఉన్న రాజేశ్వరి, చిదానంద గాయపడ్డారు. క్షతగాత్రులను మరో వాహనంలో అనంతపురం తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్


రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న పట్టణ సీఐ తేజమూర్తి

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్‌లకు సీఐ తేజమూర్తి ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. కిరాయి హత్య, దొంగతనలు, పాత నేర చరిత్ర ఉన్న వారిని పిలిపించి మాట్లాడారు. ప్రశాంత జీవితం గడపాలని గతంలో ఉన్న విధంగానే ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

పొలాల రహదారి పనుల పరిశీలన


పొట్టిపాడు వద్ద జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న రాజశేఖర్‌రెడ్డి తదితరులు

వజ్రకరూరు: పొట్టిపాడు వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి పొలాలకు వెళ్లే రహదారుల పనులను ఆదివారం జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి విలే ఖరులతో మాట్లాడుతూ గతేడాది నవంబర్‌లో భారీ వర్షాలతో హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి రైతుల పొలాలకు వెళ్లే దారులు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేదన్నారు. దీనిపై తాము, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కాడ్ కమిటీ కింద రూ.77 లక్షలు నిధులు మంజూ రు చేసినట్లు వెల్లడించారు. ఈపనులు చేపట్టడం వల్ల రైతుల సమస్యకు శాశ్వత ప రిష్కారం లభించిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ జేఈ లు సురేష్‌నాయక్, పృథ్వీరాజ్, రైతులు పాల్గొన్నారు.